**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.06.2018.**

# <u>భార్యపై హత్యా యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్ 2011వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.127/2011 సెక్షన్ 498-ఎ, 307 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, పటమలకు చెందిన ఆలపాటి కృష్ణమూర్తి(50)కు ఈ రోజు అనగా ది.22.06.2018న మహిళా సెషన్స్ జడ్జి కోర్టులో నేరంబుజువైనందున నిందితునకు 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో…విజయవాడ, పటమట, కరణం గారి బజారుకు చెందిన ఆలపాటి అంజలి దేవికి 18 సంవత్సరాల క్రితం కృష్ణ మూర్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది వారి ఇద్దరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం తన భర్త అయిన కృష్ణ మూర్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. వివాహ సమయంలో తన భర్తకు పసుపు కుంకుమ క్రింద ఎకరం నర్ర పొలం ఇవ్వడం జరిగింది. తన భర్త అందరి దగ్గర అప్పులు చేసి పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన పొలంలో ఎకరం పోలాన్ని అమ్మివేసి ఆడబ్బులతో పారిపోవడం జరిగింది. అంతట అంజలి తన పుట్టింటికి వెళ్ళి ఉండగా కొన్ని రోజుల తరువాత అక్కడకు వచ్చి నిన్ను పిల్లలను బాగా చూచుకుంటాను అని నమ్మబలికి ఇంటికి తీసుకుని వచ్చి మరలా మిగిలిన అర ఎకరం పొలం అమ్మమని శారీరకంగా వేధించడం మొదలు పెట్టాడు, ఈ క్రమంలో తన అన్న దమ్ముల సహాయంతో అక్కడ నుండి బయటకు వచ్చి పై అడ్రస్సులో పిల్లతో తన బ్రతుకు తను బ్రతుకుతుండగా తన భర్త అక్కడకు కూడా వచ్చి పక్క ఇంటివారితో మాట్లాడకుండా శారీరకంగా మానశికంగా వేదిస్తూ, ఎవరితో మాట్లాడినా అనుమానిస్తూ హింసిస్తుండగా ది.29.08.2011వ తేది అమె ఉంటున్న ఇంటి తాళాం రానందున ప్రక్క ఇంటి అబ్బాయితో తాళాం తీయించినందున తనను అనుమానించి ఇనుపరాడ్డు సాహయంతో ఇష్టానుసారం కొట్టి అడ్డువచ్చిన పిల్లలను కూడా కొట్టి గాయపరచి చంపడానికి ప్రయత్నించినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.సాయి ప్రసాద్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పటమలకు చెందిన ఆలపాటి కృష్ణమూర్తి(50)పై ఈ రోజు అనగా ది.22.06.2018న ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో, ఆరుగురు సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి బబిత గారు నిందితునకు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమాన విధించడం జరిగింది.

---xx---